

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,25 అక్టోబర్ 2025

8 పేజీలు


# కాచుకు కూర్చొన్న గద్దలు!

- పోలవరం నిర్వాసితుల పరిహారం కాజేసేందుకు కుయుక్తులు
- ప్యాకేజి,పునరావాసం కింద రూ.1100 కోట్లు విడుదలకు సన్నాహాలు
- ఇప్పటికీ కుటుంబాల తరలింపులో ఆటంకాలు - పూర్తి కాని ఇళ్ళు



కుక్కునూరులో నిర్వాసితుల గృహాలు

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** పోలవరం ప్రాజెక్టును ఒక కొలిక్కి తెచ్చేలోపు ముంపు ప్రాంతాల్లో నిర్వాసితులకు పరిహారంతోపాటు పునరావాసం కల్పించేదిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతకుముందు ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నిక్కచ్చిగా వ్యవ్యహారిస్తారా, లేకపునరావృతం చేస్తారా అనే అనుమానాలు లేకపోలేదు. ఇప్పటికే నిర్వశిత కుటుంబాలకు పరిహారం చెల్లించబోతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. దీనిలో భాగంగా 1100 కోట్లు చెల్లించేదిశగా సన్నాహాలుచేస్తున్నారు.ఇప్పటికే నిర్వశిత కుటుంబాలకు అందే సాయంలో కొంత మేర నొక్కెసేందుకు దళారులు గద్దల్లా కాచుకు కూర్చున్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో స్థానిక కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరగా తీసుకొని ఇంతకుముందు కూడా కమిషన్‌ల పేరిట దండు కొన్నారనే విమర్శలు ఉన్నాయి.ఆర్అండ్ఆర్ అమలు చేసే విషయంలో ఆది నుంచి ఇలాంటి ఆరోపణలు తొంగి చూస్తున్నాయి.వాస్తవానికి ఈసారి కూడా ప్రాజెక్టులో 45.72 మీటర్లఎత్తుననీళ్లునిలబెట్టేందుకు అవసరమైన స్థాయిలో పనులు అన్నింటిని 2027 నాటికీ పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది .అయితే కాంటూర్ 41.15 మీటర్ల మేర నీరు నిల్వ ఉండేలా దీనికి అవసరమైన మేరమాత్రమే పునరవాసం కల్పించబోతున్నారు.

- తరువాయి 2లో..

## ఒకే కుటుంబంలో ముగ్గురు సర్పంచులు - ఒకరు సొసైటీ చైర్మన్

నర్సాపురం, మేజర్‌న్యూస్ :

- మిగతా 8 లో..

# అభివృద్ధి - సంక్షేమానికి, రాజకీయ, సినీరంగానికి కొత్తబాటలు వేసిన ఎన్‌టిఆర్

- తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాపురుషుడు
- ఎన్టీఆర్ విగ్రహం,పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి పార్థసారథి, ఎంపి.మహేష్,ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం మర్రిబంధం ఎన్టీఆర్ నగర్లో శుక్రవారం స్వర్గీయనందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్రగృహనిర్మాణ,సమాచారపౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏపి ఆప్కాబ్,ఉమ్మడిజిల్లాల డిసిసిబి చైర్మన్‌గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించి, పూలమాలలు

- తరువాయి 2లో..

# ఆధ్యాత్మిక కళాకేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే బొలిశెట్టి





**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు మండలం అలంపురంలో అదేగ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ కొలనువాడ బంగార్రాజు నిర్మించిన శ్రీ సత్య సాయి రామానంద యోగి, రావమ్మ ఆధ్యాత్మిక కళాకేంద్రాన్ని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ లు శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ బంగార్రాజు ఆధ్వర్యంలో శ్రీ వెంకటరమణ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెద్ద కృష్ణంరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర

- తరువాయి 2లో..




# కాచుకు కూర్చొన్న గద్దలు!

మొదటిపేజి తరువాయి

**-ఎన్నో కలలు మరెన్నో ఆశలు -** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రాంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు నిర్వశితులు కోరుకున్నట్టు ఏది జరగలేదు. 2014-19 మధ్యన ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా సాగింది. ఆతరువాత కరోనా వ్యాపించి వ్యవస్థ లన్ని స్తంభించాయి. జగన్ జమానాలో ఈకారణంగా కొంత మేర పనులు మంద గించాయి. అయితే మళ్ళీఈ ఏడాదిన్నరలో తిరిగి పనుల్లో వేగం పెరిగింది. 2027 నాటికీ ఎట్టి పరిస్థితిలో పనులన్నీ పూర్తి చేస్తామనే ధీమా కూటమి ప్రభుత్వం కనపరస్తోంది. ఇంకో వైపుఇప్పటికే పునరావాసం విషయంలో తాము ఆశించినట్టుగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం లేదన్న భావనలో కేంద్రం ఉంది. అయితే కేంద్ర జలవనరుల మంత్రి ఈ మధ్యనే ఈ అంశం పై మంత్రి రామానాయుడు, రాష్ట్ర అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పునరావాసం నిమిత్తం 1100 కోట్లు సాయం ప్రకటించిన వైనాన్ని రాష్ట్ర మంత్రి గుర్తు చేశారు.

భూ సేకరణ, కాలనీల నిర్మాణం, భూమి కి భూమి కింద నిర్వశితులకు కల్పించడం వంటి విషయంలో నిర్వశితులలో అత్యధికులు అసంతృప్తితో ఉన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన లక్ష ఎకరాలు సేకరించాలిసి ఉండగా ఇప్పటకీ ఇంకా ఎనిమిది వేల ఎకరాలు సేకరణ మిగిలే ఉంది. దీనికి తోడు నిర్వశితులకు అందించాలిసిన భూమి విషయంలో ప్రత్యేకించి వారి అభిప్రాయాలు పరిగణ లోకి తీసుకోక పోవటం, మరికొందరి అనవసర జోక్యం తోడవడం నిర్వశితులకు శాపమైంది. ప్రాజెక్టు పరిధిలో సుమారు 38 వేల కుటుంబాలను పునరావాస కాలనీలకు చేర్చాలిసి ఉన్నా ఇప్పటికీ అది జరగలేదు. ఇప్పటి వరకు కేవలం 20 వేల నిర్వాసిత కుటుంబాలకు మాత్ర మే పునరావాస ప్యాకేజీ అందింది.

- మాటేసిన దళారులు -ప్రాజెక్టు పరిధిలో నిర్వశితులకు పరిహారం అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 781 నిర్వాశిత కుటుంబాలకు పునరావాసార ప్యాకేజీ కింద 71 కోట్లు కేటాయించారు. గిరిజనులకు భూమికి భూమి కింద సాగుకు వీలుగా 4వేల ఎకరాలు, పది వేలకు పైగా ఇళ్ల నిర్మాణం కింద కలిపి మొత్తం మీద మరో 828 కోట్లు కేటాయింపు కు వీలుగా సన్నాహాలు జరుగు తున్నాయి. అయితే ఇప్పటికీ వచ్చే ఏడాది మార్చి నాటికి 6వేల కుటుంబాలు, ఆ తదుపరి 2027 నాటికి మరో 17వేల కుటుంబాలను తరలించాలని నిర్ణయించారు. గతంలో ప్యాకేజీ కింద నిధులు విడుదల అయినప్పుడు దళారులు ఇష్టానుసారం కాజేసినట్టు విమర్శలు ఉన్నాయి. అలాంటి తరహా లో కొందరు ప్రజా ప్రతినిధులు కూడా దళారుల తరహా లోనే కొమ్ముకా సినట్టు ఆరోపణలు వినిపించాయి. పోలవరం నిర్వాసితులు నుంచి కమీషన్ నొక్కెందుకు దళారులు సిద్ధం గా ఉన్నారని సీనియర్ నేత కరాటం రాంబాబు సంచలన ప్రకటన చేశారు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ పెద్దలను అప్రమత్తం చేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ : ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ రోటరీ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు, కార్యదర్శి సంధ్యా ప్రవల్లిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీలో తపస్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రిన్సిపాల్ బుద్దాల సురేష్, రొటేరియన్లు గణిత ఆనంద్ ప్రసాద్, పాలపర్తి శ్రీనివాస్, టీవీబిఎ తుకారం, కొమ్ముకూరి నాగేశ్వర రావు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలియో మహమ్మారిని తరిమి కొడదాం అంటూ తదితర నినాదాలతో ప్రదర్శన జరిగింది. రోటరీ సభ్యురాలు నరం రేణుక ఆధ్వర్యంలో మండల మెడికల్ టీం, ఎంఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పోలియో శాఖ నుండి ఏఎస్ఐ నండూరి సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. రోటరీ అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ పోలియో నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక బోసు బొమ్మ సెంటర్ లో మానవహారం జరిగింది.

## మద్దిలో సప్తాహ కార్యక్రమం ప్రారంభం



జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న కార్తీక మాస మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం సప్తాహ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి ఆర్. వి. చందన భజన పాళీలకు వామణులు, అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సప్తాహ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్విరియంగా 24 గంటల పాటు భక్తి సంకీర్తనలతో జరుగును. అనంతరం కార్తీక మాసం సందర్భంగా ఆలయం నందు గోపూజ కార్యక్రమం జరిగింది.

- శ్రీ స్వామివారి గ్రామోత్సవం వాయిదా - కార్తీక మాస మహోత్సవములలో భాగంగా ఈనెల 26వ తేదీ ఆదివారం జరుగు శ్రీ స్వామివారి గ్రామోత్సవం వాతావరణం మార్పుదల కారణంగా (తుఫాన్) నవంబర్ 2వ తేదీ ఆదివారంకు మార్చడం జరిగిందని దీనికి గ్రామస్తులు భక్తులు సహకరించాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఈవో ఆర్ వి చందన తెలిపారు.

# అభివృద్ధి - సంక్షేమానికి, రాజకీయ, సినీరంగానికి కొత్తబాటలు వేసిన ఎన్టిఆర్

మొదటిపేజి తరువాయి

వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని ముద్రవేశారని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని, అందరూ ప్రతి రోజు స్మరించు కుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో రూ 1లక్ష కోట్ల రూపాయలు సంక్షేమాన్ని అందజేశామని అన్నారు. 1000 మెగావాట్ల డేటా సెంటరును తీసుకొచ్చామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ. 7 లక్షలు 48 వేల కోట్లు పెట్టుబడిగా తీసుకొచ్చారని, యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

-పేదల జీవితాల్లో ధైర్యం నింపిన ఎన్టీఆర్

-పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు నేను చాలా చిన్న పిల్లవాడిని అని, ఏ ముహూర్తంలో పార్టీ పెట్టారోగాని ఎంతోమందికి రాజకీయ బిక్ష ద్వారా ఎన్నో పదవులు అందాయని అన్నారు. కేంద్రం, రాష్ట్రం ఒకే పార్టీలో అధికారంలో ఉంటే ఆ రాష్ట్రాలకు అభివృద్ధి సంక్షేమలో తిరుగులేదని అన్నారు. ఉదాహరణకు గుజరాత్ 15 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉన్నారని, దీపావళి పండుగ మానివేసి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విదేశాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు కోసం కృషి చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. ఏలూరు పార్లమెంటు, నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి, పెండింగులో ఉన్న పనులుపై పార్లమెంటులో నేను, రాష్ట్ర శాసనసభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అనాడు ఎన్టీఆర్ పార్టీని స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ప్రపంచ స్థాయిలో ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, యన్టీఆర్ వీరాభిమానులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కళాకేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే బొలిశెట్టి

మొదటిపేజి తరువాయి

మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ అలంపురం గ్రామం రాజకీయాల కతీతంగా ప్రజలు ఐక్యతగా చేస్తున్న అభివృద్ధిని అభినందించారు. ప్రవాస భారతీయుడు బంగారాజు పుట్టిన గడ్డపై మమకారంతో, తన సద్గురు సత్యసాయి బాబా, తల్లిదండ్రులు రామానంద యోగి, రావమ్మల రుణం తీర్చుకోవడానికి వారి పేరట ఆధ్యాత్మిక కళా కేంద్రాన్ని ఏర్పాటు చేయటం, దానిని ఉచితంగా ప్రజలకి ఇవ్వడం ఎంతైనా అభినందించ దగ్గ విషయం అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దాతను అభినందిస్తూ వారి చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. దాత డాక్టర్ కొలనువాడ బంగారాజు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, గురువు రుణం తీర్చుకోవడానికి వారి పేరట భగవాన్ సత్యసాయి శత వర్ష జయంతి సందర్భంగా ఈ ఆధ్యాత్మిక కళాకాంద్రాన్ని ఏర్పాటు చేశామని, దానిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు శ్రీ వెంకటరమణ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెద్ద కృష్ణంరాజు మాట్లాడుతూ తన పిల్లల బాధ్యతలు పూర్తయ్యాయని, ఇక తన జీవితం సేవా కార్యక్రమానికి అంకితం అన్నారు. యోగ, సత్య సాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐతంపూడి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి, మాజీ సర్పంచ్ కొలనువాడ సత్యనారాయణ రాజు, నరిసే సోమేశ్వరరావు, పెనుమర్తి హరిచంద్ర, సర్పంచ్ తాతిపూడి ప్రగతి, ఎంపీటీసీలు శ్రీదేవి, పుష్పలు, దాసరి అప్పన్న, ప్రత్తిపాడు గ్రామ జనసేన అధ్యక్షుడు చెరుకూరి పండు, భోగేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వరరావు, సత్యసాయి సేవా సమితి నాయకులు జనార్ధన్ రావు, పాలూరి రాంబాబు, గ్రామ పెద్దలు, చారిటబుల్ ట్రస్ట్ మోటివేటర్స్ పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న అంబేద్కర్ సేవా సమితి





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాలుడి కి ఆర్థిక సహాయం అందించిన బి ఆర్ అంబేద్కర్ సేవా సమితి సభ్యులు ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన ఊదరకొండ నానాజీ, మనీషా ల కుమారుడు గత కొద్ది కాలం నుండి క్యాన్సర్ వ్యాధి తో బాధ పడుతున్నాడు. విజయవాడ రెయిన్బో హాస్పిటల్ లో మాత్రమే ట్రీట్మెంట్ దొరుకుతుంది. అని తెలుసుకున్న బాబు తల్లిదండ్రులు రెయిన్బో హాస్పిటల్ లో జాయిన్ చేశారు. అయితే క్యాన్సర్ వ్యాధికి15 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. వారికి అంత డబ్బు ఖర్చు పెట్టే స్తోమత లేక ఆర్థిక సాయం చేయాలని మండలంలోని పంగిడిగూడెం గ్రామ అంబేద్కర్ సేవ సమితి వారిని సంప్రదించారు. దీనికి స్పందించిన సేవ సమితి సభ్యులు విరాళాలు ద్వారా సేకరించిన 50 వేల రూపాయిలను శుక్రవారం ఉదయం రెయిన్బో హాస్పిటల్‌లో బాబు తల్లిదండ్రులకు అందించారు. పసిబిడ్డ కోసం స్పందించిన దాతాలందరికీ బాబు తల్లిదండ్రులు మరియు అంబేద్కర్ సేవ సమితి సభ్యులు హృదయ పూర్వక ధ్యవాదములు తెలియజేశారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 5 మద్యం సీసాల స్వాధీనం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్వహించిన దాడులలో శుక్రవారం పాలకొల్లుకు చెందిన జి ఈశ్వర్ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 5 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐ పి. మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ జి . రఘు తెలియ చేశారు.

# శ్రీ రామచంద్ర ఇంజనీరింగ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన






**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్య చంద్రరావు శుక్రవారం శ్రీ రామచంద్ర ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులు,విద్యార్థినులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విద్యార్థులతో మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సైబర్ నేరాల పెరుగుదల,వాటి ప్రభావం,సైబర్ భద్రత పట్ల జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు.అతిథిగా సిఐడి డీఎస్పీ సైబర్ క్రైమ్ డాక్టర్ రవి కిరణ్ హాజరై సైబర్ నేరాలు జరిగే విధానం గురించి తెలియ చేస్తూ ఈ మధ్యకాలం ఎక్కువగా వృద్ధులను లేదా పదవి విరమణ చేసినటువంటి పెద్దలను కొంతమంది వ్యక్తులు సిఐడి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ లేదా ఉన్నతాధికారులమంటూ ఫోన్లు చేస్తూ భయపెడుతూ డిజిటల్ అరెస్ట్ కు పాల్పడుతున్నట్లు, బ్యాంక్ ఫ్రాడ్ తక్కువ వడ్డీ రేటుతో లోన్లు ఇప్పిస్తామని ఎక్కువ వడ్డీ కల్పిస్తామని డిపాజిట్లు చేయించుకుని మోసం చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం అందించిన ఎడల సైబర్ సెల్ అధికారులు తగిన సహాయ సహకారాలను అందిస్తారని తెలియచేశారు.

విద్యార్థులకు అత్యవసర సమాచారం కోసం డయల్ 112 అత్యవసర సేవలు,మహిళా శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 79934 85111,టోల్ ఫ్రీ నెంబర్ 181వినియోగ విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు, సైబర్ సెల్ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై వల్లి పద్మ,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక : కోచ్ రాందాస్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ ,వాలీబాల్ అండర్ 17 ,అండర్ 19 విభాగాలలో ఎల్ఆర్డి స్పోర్ట్స్ అండ్ డిఫెన్సీ అకాడమీ నుంచి ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎల్ఆర్డి స్పోర్ట్స్ అండ్ డిఫెన్సీ అకాడమీ డైరెక్టర్,కోచ్ డా' రాందాస్ తెలిపారు.ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ సతీష్, స్వాంతన్ కుమార్, హనుమాన్ నాయక్, మాధవరావు, భాను ప్రకాష్ నాయక్‌లు కబాడీ ,వాలీబాల్ క్రీడలలో జిల్లాస్థాయికి ఎంపికయ్యారని, ఆగిరిపల్లిలో గత 11 సంవత్సరాలుగా నడపబడుతున్న ఎల్ఆర్డి స్పోర్ట్స్,డిఫెన్స్ అకాడమీలో చదువుతోపాటు ఆటలలోనూ రాణిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌటుపల్లి లక్ష్మీ విక్టర్ బాబు,టీడీపీ నాయకులు మడుపల్లి గోపాల్, కంబాల ప్రదీప్ ఎమ్మార్పీఎస్ (కన్వీనర్) బి.రాము,టి.నరేష్ ,డి. కరుణాకర్ తదితరులు పాల్గొని,ఎంపికైన క్రీడాకారులను,వారికి శిక్షణ ఇచ్చిన రాందాస్ బృందాన్ని అభినందిస్తూ క్రీడలకు నిలయమైన ఆగిరిపల్లి గ్రామంలో ఎంతోమంది క్రీడాకారులను తయారు చేస్తూ వారికి శిక్షణ ఇవ్వడం గమనార్హం అని కొనియాడారు.

# జోరు వర్షంతో స్తంభించిన జనజీవనం





## - రోడ్డు పూర్తిగా తెగిపోవటంతో కైకలూరు
## - కలిదిండి రాకపోకలు బంద్

**కైకలూరు,మేజర్‌న్యూస్:** తీవ్ర అల్పపీడన ప్రభావంతో ఎడతెరపలేని వర్షంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఇంటి నుండి కాలు బయట పెట్టే పరిస్థితి లేదు. మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజీలు పొంగటంతో నీరంతా రోడ్లపైకి చేరింది. భారీ వర్షంతో గ్రామాల్లోని అంతర్గత రోడ్లు ఆర్ అండ్ బి రహదారులు కాలువలను తలపించాయి. కలిదిండి లార్వా మురికి కాలువ పై ఉన్న రోడ్డు పూర్తిగా తెగిపోయి కలిదిండి కైకలూరు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాల కారణంగా భారీగా అధిక లోడులు రవాణా అవటంతో అంతరాయం ఏర్పడినది వాహనందారులు జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరారు. స్థానిక కైకలూరు తాసిల్దార్ కార్యాలయం ఎండిఓ కార్యాలయానికి వెళ్లే దారి పూర్తిగా ముంపు బారిన పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కైకలూరు ప్రధాన జాతీయ రహదారి 165 పై నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తారు. ఈ రహదారి ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ప్రాధాన్యత గుంతలు లేని రహదారులు వేస్తామని చెప్పిన పాలకులు మాటలు నీటి మీద రాతలుగా మారాయి. స్థానిక వెలమపేట కాలనీ, టౌన్ హాల్ వద్ద రోడ్డుపై నీరు చేరాయి. అలాగే బస్టాండ్ జూనియర్ కాలేజీ వద్ద రోడ్డుపై గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు.

చిత్తడి చిత్తడిగా రోడ్డు తయారవడంతో రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనదారులు పాదా చారులు విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని రాచపట్నం, సీతనపల్లి గ్రామాలకు రాకపోకలు సాగించే వాహన చోదకులు ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులు చెందుతున్నారు. రోడ్లపై నీళ్లు నిలిచి నాలుగైదు రోజులు అలాగే ఉంటున్నాయి. నీరు పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరు పోవడం లేదు ఆక్వా రైతులు చేప. రొయ్యలను కాపాడుకునేందుకు వర్షంలో తడుస్తూ చెరువుల వద్ద పడిగాపులు పడుతున్నారు. ప్రజలు ఇళ్లకే పరిమితమై పరిమితమయ్యారు. దీనితో కూరగాయల మార్కెట్ వేలవేల పోయింది. చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక లబోదిగో మంటున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన సీఈవో



**లింగపాలెం,మేజర్ న్యూస్:**-ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలో లింగపాలెం గ్రామపంచాయతీ పరిధిలో కుమ్మర్ల బజారులో శుక్రవారం పారిశుద్ధ్య పనులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లింగపాలెం సీతమ్మ చెరువుకు దగ్గర్లో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తకుప్పలను తొలగించాలని ఆదేశించారు.ప్రతి ఇంటి నుండి చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి హరిత రాయబారులకు అందించాలని సూచించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వర్మి తయారు చేయడానికి అనుసరిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన ,డ్రైనేజీలలో మురుగు ఎక్కడ నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని, వర్షాకా లంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, క్లోరినేషన్ చేసి మంచినీటి సరఫరా చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్ ,పంచాయితీ కార్యదర్శులు ఎం సుగుణ రాజు,సిహెచ్ రాజు హరిత రాయ బారులు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీత భవాని !




**మండవల్లి/కైకలూరు, మేజర్‌న్యూస్ :** మండవల్లి మండవల్లి మండలం చిన్న అగ్రహారంకి చెందిన కిలాడి శ్రీనివాసరావు (లేట్), జ్యోతిల కుమార్తె అయిన భవాని శ్రీ చైతన్య స్కూల్లో హైస్కూల్ సి-బ్యాచ్ హిందీ టిచర్‌గా పని చేస్తున్నారు, మానవసేవే మాధవసేవ అని నమ్మిన భవానికి సమాజం పట్ల ఉన్న బాధ్యత, అంకిత భావంతో తాను చేస్తున్నా ఎన్నో సామాజిక సేవలను చేసి విశిష్టసేవ అవార్డుసొంతం చేసుకున్నారు. హైదరాబాద్ మనం ఫౌండేషన్ వారు గుర్తించి డాక్టర్.ఏపి.జే అబ్దుల్ కలాం సేవా రత్న నేషనల్ అవార్డుతో,కవి,రచయిత డాక్టర్ పూసల రజని గంగాధర్ ,ఇతర రచయితలు, సాహితికారులు,అవార్డు గ్రహీతలు భవానిని అభినందిస్తూ హైదరాబాద్ గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ వేదికగా సన్మానించారు,అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు ప్రధానంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భవానికి విద్య నేర్పిన గురువులు బంధుమిత్రులు,రక్త సంబంధులు, రాజకీయ నాయకులు,అభినందనలు తెలియజేశారు.

# ఎడ్యూ ఐకాన్ 2025 అవార్డు అందుకున్న కొమ్ముల రామకృష్ణ



**పెనుగొండ, మేజర్‌న్యూస్:** విద్యారంగంలో విశేష కృషి చేసి ప్రతిభ కనబరుస్తున్న ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కొమ్ముల రామకృష్ణకి దేశవ్యాప్తంగా అందించే “ఎడ్యూఐకాన్ 2025’అవార్డు లభించింది.ఈ ప్రతిష్టాత్మక అవార్డును మల్లూ బ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ వారు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిషా, అపుస్మా, ట్రస్మా సంస్థలతో కలిసి అందజేశారు.ఈఅవార్డును 2025 అక్టోబర్ 23న విశాఖపట్నంలోని హొటల్ ఫెయిర్‌ఫీల్డ్ మ్యారియట్ వేదికగా జరిగిన ఘన కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు భరత్, నిషా అధ్యక్షులు కులభూషణ్ శర్మ,అపుస్మా చీఫ్ మెంటర్ కృష్ణారెడ్డి, అపుస్మా అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, ట్రస్మా అధ్యక్షులు మధు,మల్లూ బ్యూరో అధ్యక్షులు మల్లూ రామునాయుడు, మల్లూ శ్రీవాణిద్వారా రామకృష్ణ స్వీకరించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికోసం నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టి, విద్యను ఆనందదాయకంగా మార్చడం మా లక్ష్యం అన్నారు.

# సముద్రపు కోత నిరోధక నిర్మాణాన్ని డిసెంబర్ నాటికి పూర్తి





**– మత్స్యకారులు సముద్రంలోనికి వేటకు వెళ్లరాదు : జిల్లా కలెక్టర్**

**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్** : కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం పెద్దమైనవాని లంక గ్రామం సముద్రపు కోతకు గురి కాకుండా నిర్మిస్తున్న అడ్డుకట్టను డిసెంబర్,2025నాటికి యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేయాలని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత గుత్తేదారును ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ పెద్దమైన వానిలంక గ్రామం వద్ద సిఎస్ఆర్ నిధులు రూ.13.5 కోట్ల వ్యయంతో ఒక కిలోమీటర్ పరిధిలో నిర్మాణం చేపట్టిన సముద్రపు కోత నిరోధక కట్ట నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.తొలి విడతగా ప్రారంభించిన అడ్డుకట్ట నిర్మాణం పనులు 400మీటర్ల పరిధిలో పురోగతిలో ఉన్నాయని, దీనిలో 60 మీటర్ల పరిధిలో జియో ట్యూబ్ ఏర్పాటు, 200 మీటర్ల పరిధిలో జియోవాల్ నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మొత్తం పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం తీవ్ర వాయుగుండం దృష్ట్యా సముద్ర తీరప్రాంతంలో పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని, ఇప్పటికే వేటకు వెళ్తే తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని అక్కడకు చేరుకున్న మత్స్యకారులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం, ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి పేరాల మోహన రావు, ఇరిగేషన్ శాఖఈఈ సత్యనారాయణ, ఇంచార్జ్ తహసిల్దార్ ఎన్ఎస్ఎస్వీ ప్రసాద్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# బస్సు ప్రమాదంలో మృతులకు ఎమ్మెల్యే బాలరాజు ప్రగాఢ సానుభూతి



**జీలుగుమిల్లి , మేజర్ న్యూస్** : కర్నూలు దగ్గర జరిగిన బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతై మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలియజేశారు. బస్సు ప్రయాణంలో గాడ నిద్రలో ఉండగా ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది ప్రయాణికులు అగ్నికి ఆహుతి కావడం దిగ్భ్రాంతికి గురు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ఈ మంటలకు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందుగానే ట్రావెల్స్ యజమానులు బస్సులను మెయింటినెన్స్ చేపిస్తే ఎంతో విలువైన ప్రాణాలను పోగొట్టు కోవలసిన పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. అత్యంత దయనీయ స్థితిలో కుటుంబ సభ్యులు మృతి చెందడంతో ఆయా కుటుంబలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు బాలరాజు పేర్కొన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యంగా ఉండాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తాం

**– బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలకు,గ్రామ పంచాయతీలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ వెల్లడించారు. స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా గ్రామాలలో ప్రజలలో చైతన్య నింపేందుకు కమిటీలను నియమించి మన ఊరు మన జెండా పేరుతో గ్రామాలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే లక్ష్యంగా జీలుగుమిల్లిలో బిజెపి సీనియర్ నాయకులు చాత్రాతి ప్రసాద్ నివాసంలో బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్,రాష్ట్ర మహిళ మెంబర్ బోరగం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రజలకు ఏది అవసరమో ఆ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో వైద్యం అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఒక ఎంపీ స్థానానికి ఒక మెడికల్ కాలేజ్ ఉండేలా రాష్ట్రంలోని 25 ఎంపీ స్థానాలకు 25 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారని గుర్తుచేశారు. నిర్మల కిషోర్ మాట్లాడుతూ ఆసుపత్రులను పిపిపి మోడ్లో తీసుకురావడం శుభపరిణామం అని గతంలోనే అనేక పథకాలు ఈ విధానంలో ప్రవేశపెట్టి విజయవంతం చేస్తున్నట్లు గుర్తు చేశారు.రాష్ట్ర మహిళా మెంబర్ బోరగం వెంకటలక్ష్మి మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో రెండు వేల కోట్లతో చేపట్టబోయే నేవీ ఆయుధ కర్మాగారం వలన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మోడీ గుర్తించారు కాబట్టే అన్ని వేల కోట్ల రూపాయలను ఈ ప్రాంతంలో పెట్టుబడులుగా ఇస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు,రాష్ట్ర నాయకులు నివాస్, విశ్వనాథ్,కారంకి శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, కేవిఎల్ ప్రసాద్, నెహ్రూ రెడ్డి, పులగం సుబ్బారెడ్డి, రేపాక గోపాలరావు, పసుపులేటి కృష్ణమోహన్, భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ఊక సూర్య చంద్రరావు నల్లమోతుల లక్ష్మయ్య తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో రాజ్యాంగ విలువలు పౌర అవగాహన ప్రజాస్వామ్య నైపుణ్యాలను పెంపొందించుటకు ఆగిరిపల్లి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో ఈనెల 22వ తేదీన పాఠశాల స్థాయిలో వ్యాసరచన, డిబేటింగు,క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతి పాఠశాలలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులతో శుక్రవారం మండల స్థాయి పోటీలను జడ్పీహెచ్ఎస్ ఆగిరిపల్లిలో నిర్వహించారు. మండల స్థాయి పోటీలలో ఎన్ పల్లవి నైన్త్ క్లాస్ జెడ్పిహెచ్ఎస్ ఆగిరిపల్లి, సిహెచ్ స్రవంతి ఎంపియుపి ఎస్ సీతారామపురం, ఎం రాజేశ్వరి జడ్పీహెచ్ఎస్ ఎం సురవరం పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులను నూజివీడు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఈనెల 29,30 తేదీలలో పంపించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పి పుష్పలత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు ఇతర ఉన్నత పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు నిర్వహించారు. విజేతలను ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారులు ఎస్ హేబెల్ , కె ఆనంద్ కుమార్ అభినందించారు.

# గల్ఫ్‌కి వెళ్లి మోసపోతున్న మహిళలకు శిక్షణ కార్యక్రమాలు

**– పెద్దమైనవాని లంకలో 78 ఇళ్ల నిర్మాణాలకు చర్యలు**

**నరసాపురం,మేజర్ న్యూస్** : జిల్లాలో చాలా మంది మహిళలు సరైన అవగాహన లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోతున్నారని,వారికి అండగా నిచ్చేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించి అమలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెద్దమైన వాని లంక డిజిటల్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి అండ్ సీఈవో గుమ్మల గణేష్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కలిసి డిజిటల్ భవనంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా నుండి ఎంతోమంది మహిళలు సరైన అవగాహన లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోతున్నారని, వీరికి అండగా నిలిచేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించి అమలకు చర్యలు తీసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. డిజిటల్ భవన్‌లో శిక్షణా తరగతులు నిర్వహించినట్లే మరికొన్ని శిక్షణలను ఇచ్చేందుకు నరసాపురంలో అనువుగా ఉన్న భవనాన్ని పరిశీలించాలని ఆర్డీవోను ఆదేశించారు. పెద్దమైన వాని లంక గ్రామస్తులలో అర్హులైన 78 మంది లబ్ధిదారులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద రిజిస్టర్ చేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు.పీఎం లంక పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో మార్గం మధ్యలో తూర్పుతాళ్ల లక్కవరం వద్ద కొంతమంది



గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కారుని ఆపి త్రాగునీటి పైపులో వర్షపు నీరు కలిసి వస్తున్నదని ఈ సమస్యను పరిష్కరించాలని కోరడంతో,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రెండు రోజులలోపుగా సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు.ఈ సందర్భంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి అండ్ సీఈవో గుమ్మాల గణేష్ కుమార్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ లోకమాన్,జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పిఆర్ఓ పి.మోహనరావు, తహసిల్దార్ ఎన్ఎస్ఎస్వీ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# 27న సహకార సంఘాల మూసివేత



**నరసాపురం,మేజర్ న్యూస్** : సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 27వ తేదీ సోమవారం విజయవాడ ఆప్కాబ్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించనున్నట్లు సహకార సంఘ ఉద్యోగులు తెలిపారు.శుక్రవారం పట్టణంలోని సెంట్రల్ బ్యాంకులో జరిగిన సమావేశానికి ఎల్బీచర్ల సహకార సంఘం సీఈవో కో య ఏసుప్రభు అధ్యక్షత వహించారు. 2019 సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన జీఓ 36ను అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర సమస్యల పరిష్కారం కోసం ఈ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నరసాపురం ప్రాంతంలో ఉన్న సహకార సంఘాల ఉద్యోగులు ఆ కార్యక్రమంలో పాల్గొనాలని, ఆరోజు సహకార సంఘాలను పూర్తిగా మూసివేయాలని సమావేశంలో తీర్మానించారు. నర్సాపురం మొగల్తూరు మండలాలకు చెందిన వివిధ సహకార సంఘాల సీఈవోలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సోషల్ సర్వీస్ సెంటర్ చే నిత్యావసరాలు,మందులు పంపిణీ





ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు ఆర్‌సిఎం పీఠంలోని సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా వరద ముంపు గ్రామ ప్రజలకు తక్షణ సహాయం.పోప్‌లియో 10వ పిలుపు మేరకు,ఏలూరు బిషప్ ,సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సి) చైర్మన్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జయరావు పోలిమెర నాయకత్వంలో, ఎస్ఎస్‌సి డైరెక్టర్ ,ఏలూరు డయోసెస్ ఛాన్సలర్ రెవరెండ్ ఫాదర్ టి. ఇమ్మాన్యుయేల్,ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. భారీ వర్షాలు,వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముంగండ,ముక్తేశ్వరం, కొమరగిరి, ముమ్మిడివరం, బొబ్బర్లంక, నిడదవోలుతో సహా అధికంగా నీట మునిగిన ప్రజలకుతక్షణ సహాయం అందించారు. బాధితులందరికీ ఆహారం,రేషన్ కిట్లు, దుప్పట్లు, వంట పాత్రలు,ప్రథమ చికిత్స మందులు వంటి అత్యవసర సహాయ సామగ్రిని పంపిణీ చేశారు. స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, సెయింట్ విన్సెంట్ డి పాల్ సొసైటీ సభ్యులు,కమ్యూనిటీ నాయకులు బాధిత కుటుంబాలను గుర్తించడంలో సహాయ కార్యక్రమాలను మారుమూల, ఒంటరిగా ఉన్న కుటుంబాలకు చేరేలా సహకరించారు. ఏలూరులోని ఎస్ఎస్‌సి కార్యాలయంలో నిత్యావసర సరుకులను బిషప్ జయరావు పొలిమేర,వికార్ జనరల్ ఫాదర్ పి.బాల ,ఏలూరు డయోసెస్ ఛాన్సలర్ రెవరెండ్ ఫాదర్ టి.ఇమ్మాన్యుయేల్ ప్రార్థన చేసి వాహనాలలో వరద బాధిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా సోషల్ సర్వీస్ సెంటర్ తక్షణ సమయంతోపాటుగా ప్రతిక్షణం వాతావరణ మార్పులను పరిస్థితులను తమసిబ్బందితో పర్యవేక్షిస్తు సమయానుకూలంగా పునరావాస కార్యక్రమాలతో రూపొందించుచున్నది.

## తుఫాను ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన విప్ నాయకర్



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని వేములదీవి గ్రామం పరిసర ప్రాంతాలు వడ్డివారిపాలెం,సర్దుకొడప,కాపులకొడప ప్రాంతాలు జలమయ మయ్యాయి ఈ నేపథ్యంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ వేములదీవి గ్రామాన్ని సందర్శించి, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. వరదల కారణంగా నష్టపోయిన గృహాలను పరిశీలించి, బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రభుత్వం తరుపున బాధితులకు అన్ని విధాల సహాయం అందిస్తామని భరోసా కల్పిస్తూ, ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు . అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన సహాయాన్ని అందించాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ, వేములదీవి వెస్ట్ సర్పంచ్ ఒడుగు ఏసు బాబు, ఉంగరాల నాగరాజు, బందెల రవీంద్ర, వలవల నాని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు జనసేన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు దుర్ఘటనపై ఎమ్మెల్యే రాధాకృష్ణ దిగ్భ్రాంతి



తణుకు, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లాలో అగ్నిప్రమాదానికి గురై సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు.

# రూ.1 కోటి 50 లక్షల అంచనాలతో ఆధ్యాత్మిక పార్కు అభివృద్ధి





– ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సంకల్పం

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకతిరుమలలో రూ. 1కోటి 50లక్షల అంచనాలతో ఆధ్యాత్మిక పార్కు అభివృద్ధికి గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సంకల్పించారు.ద్వారక తిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని,వారికి ఆధ్యాత్మికతతో స్వాగతం పలకాలని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు. గురువారం ఉదయం స్థానిక లింగయ్య చెరువు ను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జోరున కురుస్తున్న వర్షంలో పరిశీలించి,సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అంచనాలు తయారు చెయ్యాలని,ఎమ్మార్వో సుబ్బారావు ను వెంటనే చెరువు సరిహద్దులు,నిర్ధారించిఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు .ద్వారకాతిరుమల ప్రధాన కూడలి,గుడి సెంటర్లో ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ కుంటం స్వర్ణలత, జడ్పిటిసి శామ్యూల్, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము,మండలపార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు,ఎస్సై సుధీర్, ఎమ్మార్వో సుబ్బారావు, ఇంజనీరింగ్ అధికారులు వెంకటేశ్వరరావు,రాజేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో, శ్రీనివాస్ , గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, గోరంట్ల చంద్రశేఖర్, పెద్దింటి నాగు, స్థానిక పంచాయతీ సిబ్బంది,నాయకులు,పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్

కుక్కునూరు,మేజర్ న్యూస్ : కుక్కునూరులో జరిగిన బీజేపీ మండల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారని వాటిని ప్రజలు చక్కగా ఉపయోగించే పనిలో ఉండాలని అన్నారు. ఉచిత గ్యాస్,పీఎం కిసాన్,ఉచిత బియ్యం, మరుగుదొడ్లు,పోలవరం నిధులు ఇలా అనేక రకాలుగా కేంద్రం ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని అన్నారు. అనంతరం పార్టీలోకి పలు కార్యకర్తలను ఆహ్వానించారు.ఈ సందర్భంలో కార్యకర్తలు వారికున్న సమస్యలను పార్టీ పెద్దలకు విన్నవించారు. పోలవరం సాకుతో అభివృద్ధి కి నోచు కోవటం లేదని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూము వెంకన్న, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోరగం వెంకట లక్ష్మీ,పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్,కుక్కునూరు మండల నాయకులు వెలకం బాలక్రిష్ణ,వాడపల్లి లక్ష్మణా చార్యులు,బొల్లు ప్రసాద్, రాధాకృష్ణ,వెంకట నర్సయ్య, మండల కమిటీ సభ్యులు సతీష్,బిక్షమా చారి,రాముచారి,బొల్లు రాము,బాల మణి కంఠ,శేషగిరి,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 5న ఎంఎస్ఆర్ జాతీయ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం



పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లులో అల్లూరి సీతారామ రాజు జాతీయ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ నవంబర్ 5 న ప్రారంభిస్తున్నట్లు మాజీ ఎంపి చేగొండి హరరామ జోగయ్య, కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ముత్యాల శ్రీనివాస్ చెప్పారు. వారు కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పాలకొల్లు నుంచి ఎందరో కళాకారులు చిత్ర పరిశ్రమలో స్థిర పడ్డారని అయితే ఇటీవల తగ్గినందున ఉత్సాహంగా ఉండేవారికి శిక్షణ ఇచ్చేందుకు నవంబర్ 5 న ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.శిక్షణ కోరేవారు నవంబర్ నెలాఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని, డిసెంబర్ లో స్క్రూటినీ కమిటీలో ఎంపిక జరుగుతుందని చెప్పారు. జనవరి నుంచి ఇనిస్టిట్యూట్. ప్రిన్సిపల్‌గా ఉన్న సినీ దర్శకులు రాజా వన్నెంరెడ్డి శిక్షణ ఇస్తారని చెప్పారు. ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ అభివృద్ధి కి మంత్రులు నిమ్మల రామానాయుడు,దుర్గేష్‌లు హామీ ఇచ్చినట్లు చెప్పారు. పాలకొల్లు వంటి మారుమూల ప్రాంతాల్లో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ పెడితే అన్ని ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని జోగయ్య పట్టుదలతో ఈ ఇనిస్టిట్యూట్ ప్రారంభిస్తున్నట్లు వన్నెంరెడ్డి చెప్పారు.దీని ప్రారంభంకు ముందుకు వచ్చిన గాంధీ భగవాన్ రాజు ను అభినందనలు తెలిపారు. ఇప్పటికే భీమవరం రోడ్ లో కూడా భవనంను అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. దీనిని ముంబై, హైదరాబాద్,చెన్నైకి మాదిరిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.ఇంకా మీడియా సమావేశంలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఉపాధ్యక్షులు డిటిడిసి బాబు,బోనం వెంకట నర్సయ్య,కార్యదర్శి డా కెవిఎస్ఎన్ వర్మ,సహాయ కార్యదర్శి వితాకుల వెంకట రమణ, కోశాధికారి కలిదిండి గణపతి రాజు, సభ్యులు,చేకూరి సూరిబాబు,కెవి కృష్ణ వర్మ,రేపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 1న హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్నా విజయవంతం చేయండి



కుక్కునూర్,మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి వారిపై జరిగిన దాడిని ఖండించడానికి నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ ధర్నా నిర్వహించడం జరుగుతుందని అందుకు కుక్కునూరు మండలంలోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కుక్కునూరు మండల కన్వీనర్ గాడిద ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ మారీచుడు





**– కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ మంత్రి 'కొట్టు' ధ్వజం**

**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పెంటపాడు గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నిర్వహించారు. చంద్రబాబు నాయుడు కోసం రాష్ట్ర ప్రజలని మోసం చేయడానికి మాయలేడీగా పవన్ కళ్యాణ్‌ను పంపారని కొట్టు సత్యనారాయణ విమర్శించారు. రామాయణ కథలోని మారీచుడు క్యారెక్టర్ కు పవన్ కళ్యాణ్ చక్కగా సరిపోతాడు అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామంటూ ముందుకు వచ్చి 2లక్షల కోట్లు పైగా అప్పులు చేశారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల మీద అక్షరాల ఒక కోటి లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు జీఎస్టీ రూపంలో వసూలు చేశారని ఈ కూటమి నాయకులు రాష్ట్రానికి చేసినది ఏమీ లేదంటూ ఎద్దేవా చేశారు. ముందుగా పెంటపాడు డిగ్రీ కళాశాల వద్ద గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం మెడికల్ కళా శాలలో ప్రైవేటీకరణ వద్దంటూ కొట్టు సత్యనారాయణతో వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో కైగల శ్రీని వాస్, గుండుమొగుల సాంబయ్య, బండారు నాగు, దాసరి హైమవతి, రెడ్డి సూరిబాబు, బర్లా జయబాబు, బోనం వీరయ్య, కర్రి వరహాల రెడ్డి, బొద్దాని శ్రీనివాస్, జొన్నల అన్నవరం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణ మహా మంత్ర జపం





**– ఆలయంలో దీపార్చన,ప్రసాదం వితరణ : మాలిని మాతాజీ వెల్లడి**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ మహా మంత్రం జపం చేయడం ద్వారా ఆధ్యాత్మిక యోగ అనంతమైన శక్తి లభిస్తుందని ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు మాలిని మాతాజీ పేర్కొన్నారు. శ్రీనిధి ప్రభుజి,మాలిని మాతాజీ ఆధ్వర్యంలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఇస్కాన్ టెంపుల్ వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అశ్వరావుపేట వి కే డి వి ఎస్ కళాశాల విద్యార్థులకు హరికృష్ణ మహా మంత్రం హరినామ జపం విద్యార్థులతో చేపించారు. అలాగే శ్రీకృష్ణునికి విద్యార్థులు దీపార్చన చేశారు. అనంతరంకృష్ణ ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మాలిని మాతాజీ మాట్లాడుతూ కార్తీక మాసంలో యశోదమ్మ శ్రీకృష్ణుని తాడుతో బంధించిన మాసమని అన్నారు. ఈ కార్తీక మాసంలో హరికృష్ణ మహా మంత్రం జపం చేయడం ద్వారా ఆధ్యాత్మికయోగతో శరీరం శక్తివంతంగా మారుతుందని మాతాజీ పేర్కొన్నారు. ఇస్కాన్ టెంపుల్ నిర్మాణ స్థల దాతలు కేఎల్ నరసింహారావు, కుటుంబ సభ్యులు ద్వారా వందర్ ఆచార్య ఫీజు హోలినెస్ ఏసి భక్తి వేదాంత స్వామి శ్రీల ప్రభుపాద వారి యొక్క ఆధ్వర్యంలో ఈ ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం నడుస్తోందని అన్నారు. ఇస్కాన్ టెంపుల్ ఆలయ నిర్మాణానికి కెమిలాయెడ్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం శర్మ రూ .10 లక్షలు అందించారని అన్నారు. ఇంకా దాతలు హిందూ బంధువులు, గ్రామస్తులు, ప్రజలు, భక్తులు, ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి విరాళాలు అందించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వికేడి వివిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ శేషు, భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 26న జరిగే ఏఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం పై సమీక్ష




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీ (ఆదివారం) జరగబోయే నరసాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ కమిటీలకు బాధ్యతలు కేటాయించారు. ఈ కార్యక్రమానికి వివిధ హోదాలలో ఉన్న మంత్రులు–ఎంపీలు–పలు నియోజకవర్గల ఎమ్మెల్యేలు – వివిధ శాఖలకు సంబంధించిన కార్పొరేషన్ చైర్మన్లు – పలు నియోజకవర్గాల ఇంచార్జిలు హాజరుకానున్నట్టు రామరాజు తెలిపారు. నరసాపురం నియోజకవర్గ పట్టణ మండల గ్రామాలకు సంబంధించిన మెయిన్ కమిటీలు అనుబంధ కమిటీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు కార్యకర్తలు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఏ యం సి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, శంకు భాస్కర్ నాయుడు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ అధికారి అనంతరామారావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ సంధి నరసింహారావు, డీసీ వైస్ చైర్మన్ అందే రామకృష్ణ,ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ శంకరపు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కత్తిమండ ముత్యలరావు, బొల్ల నారాయణ విఠల్, నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడ ఉమా మహేశ్వరరావు (నరేష్), పెంద్రా శ్రీనివాస్, నల్లూరి సూర్యనారాయణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, యర్రంశెట్టి నాగేశ్వరరావు, ముక్కు బాబూరావు, మన్నే బాలకృష్ణ, పాల రాంబాబు, నక్క ఆనంద్ బాబు, మల్లాడి మూర్తి, కొట్టు సత్యన్నారాయణ, నాగిడి రాంబాబు, కొలపర్తి శివ,దొంగ మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం తమ క్యాంప్ కార్యాలయంలో వైద్య చికిత్స పొందిన తర్వాత ఆ వ్యయాలను భరించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికు దరఖాస్తు చేసిన ఆరుగురికి మొత్తం రూ. 2,53,250 విలువైన చెక్కులను అందజేశారు. మొగల్తూరుకి చెందిన పితాని తిరుపత య్యకు రూ. 20,524, మొగల్తూరుకి చెందిన బొమ్మిడి శ్రీనివాసరావు రూ. 25,166,మండ రామలక్ష్మికి రూ. 30,786, బోనం నాగలక్ష్మీ నరసింహ రావుకి రూ. 20,188,ఇందూరి మీనాకుమారికి రూ. 22,400,చింత రాజకుమారి ప్రకాష్కి రూ. 1,34,186 అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కత్తవపాడులో ఇంటింటా జపమాల ఊరేగింపు





**ఇరగవరం మేజర్ న్యూస్ :** రోమన్ క్యాథలిక్ మిషన్ ఆధ్వర్యంలో ఏసు తల్లి మరియమ్మను గౌరవిస్తూ మండలంలోని కత్తవపాడులో ఇంటింటా జపమాల ఊరేగింపు నిర్వహించినట్లు ఓగిడి విచారణ గురువు రెవెరెన్డ్ ఫాదర్ నెల్లి జార్జ్ చెప్పారు. గ్రామంలో ఈ నెల మరియమ్మ గౌరవార్ధం సంఘంలో విచారణ ఉపదేశాలు చేసి సంఘస్థులకు ఆశీర్వాద వచనాలు అందించారు అనంతరం రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి నుండి గ్రామంలో వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి వసంతాడ బాబురావు,ఆర్ సిఏంసంఘ సభ్యులు,పెద్దలు, యువకులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించినట్లు జిల్లా జాయి ంట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను రైతుసేవాకేంద్రాన్ని ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీజన్లో 4.17 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈసారి జిల్లాలోని 252 పీసీసీ సెంటర్లను ఏర్పాటు చేసి సిబ్బంది నియమించామన్నారు. వీటిని ఏ, బీ,సీ క్యాటగిరిగా విభజించినట్లు తెలిపారు. 2000 మెట్రిక్ టన్నుల పైబడి ధాన్యం కొనుగోలు చేసిన ఆర్ఎస్కేను ఏ కేటగిరిలో, 1000 నుంచి 2000 మెట్రిక్ టన్నుల లోపు కొనుగోలు చేసిన వాటిని బీ– కేటగిరిలో, వెయ్యి మెట్రిక్ టన్నుల లోపు సీ– కేటగిరీగా విభజించామన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామన్నారు. 1.25 కోట్ల గోనె సంచులు అవసరం కాగా, ఇటీవల గోనె సంచులను పరిశీలించగా 1.08 కోట్ల గోనె సంచులు ఎటువంటి చినుకులు లేనివి ఉన్నాయన్నారు. మరో 24 లక్షల గోనె సంచులు డామేజి ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ–పంటలో పేర్లు నమోదైన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఎఫ్ టి వో కోసం రైతులు తమ వేలిముద్రలు వేసి ఈ–కేవైసీ పూర్తి చేయాలన్నారు. ఎఫ్ టి వో వచ్చిన 48 గంటల్లో ధాన్యం సొమ్ములు రైతు ఖాతాలో జమ చేస్తామన్నారు. ఆయన వెంట ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తహశీల్దార్ ఎం సునీల్ కుమార్, ఏవో నారాయణరావు, సర్పంచ్ బుచ్చిబాబు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ ఉన్నారు.

# నిర్వాసితులు,ఆర్ అండ్ ఆర్ కాలనీల సమస్యల పరిష్కారానికి ఐఏఎస్ అధికారిని నియమించాలి

**– ప్రభుత్వానికి డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు సూచన**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు,సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం జంగారెడ్డిగూడెం డివిజన్ కేంద్రంలో ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ ని, సబ్ కలెక్టర్ హాలులో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సౌభాగ్య థియేటర్ వద్ద శుక్రవారం మండలంలోని తాడువాయి పంచాయతీ చల్లావారి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న పలువురు పోలవరం నిర్వాసితులు రాంబాబును కలిసి తమ గోడును వినిపించారు. తమ పడుతున్న కష్టాలను వివరించారు. అనంతరం కరాటం రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ముంపు గ్రామాలను నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్న ఆర్ అండ్ ఆర్ వాసుల సమస్యలు అదేవిధంగా ఉన్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కరించాలని కోరానని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమం రాకముందే అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి పరిష్కరించవలసి ఉందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారంలో మీడియా సహకారం



కూడా ఇవ్వాలని సూచించారు. నిర్వాసితులు పుల్లా రావు,మాచర్ల లక్ష్మయ్య, తదితరులు కరాటం రాంబాబుకు తాడువాయి,చల్లావారి గూడెం కాలనీ రోడ్డు సౌకర్యం లేదని, కాలనీలో పాఠశాల లేదని, కనీసం రోడ్డు సౌకర్యం లేదని, ఉపాధి లేక పస్తులు ఉంటున్నామని,తాడువాయిలో ఎక్స్ ప్రస్ బస్సు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని,చల్లావారి గూడెం నకు మరొక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నిర్వాసితులందరికీ నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సత్రం లక్ష్మణరావు, ఆకుల రాకేష్,అప్పన భాస్కర రావు, కాసుకుర్తి ఉమామహేశ్వర రావు,కరాటం ఉమా,తదితరులు పాల్గొన్నారు.

## 'దేశం' ఇన్చార్జి తీరుపై మాధవ నాయుడు వర్గీయుల అసంతృప్తి



**నరసాపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లేకుండా పార్టీ ఇన్చార్జ్ వ్యవహార శైలి ఉన్నదని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణం లోని రాయిపేటలో మాధవ నాయు డు నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఆదివారం జరగబోయే మార్కెట్ యార్డ్ పాలకవర్గ ఆహ్వాన పత్రికలో మాధవ నాయుడు పేరు లేకపోవడం అన్యాయం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రామరాజు తీరు వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహన్రావు,కొండేటి శ్రీనివాస్, అందే సత్యనారాయణ, చాగంటి రాము, కొండ, నరేంద్ర, మల్లి, వాతాడి కృష్ణ, పోలిశెట్టి సత్తిబాబు, మంద్రు హేమలత, రెడ్డిం శ్రీను,నడిపూడి కృష్ణ, అయితం చందు, బళ్ల మూర్తి, అడిదెల డానియల్, పరసా మురళి, కటకంశెట్టి రఘు,కొల్లటి హరికృష్ణ, కవురు రంగ, గన్నవరపు శ్రీను, పులపర్తి సతీష్, లక్కు శేషు, అనుపోజు బాబ్జి,గుబ్బల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్‌కు ఘన సత్కారం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్‌ను శు క్రవారం కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్‌గా ఎన్నికైన నియోజకవర్గం ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రోషన్ కుమార్‌ను పలువురు అభినందించారు. సన్మానించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, రాష్ట్ర మంత్రి కావాలని ఆశీర్వదించారు.

# 10వ తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి





**– జిల్లా విద్యాధికారి వెంకట లక్ష్మమ్మ**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ఏలూరు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా విద్యాధికారి వెంకట లక్ష్మమ్మ కోరారు. శుక్రవారం బాయ్స్ హై స్కూల్‌లో జరిగిన డివిజన్ స్థాయి పది మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలను బేరీజు వేసుకుని ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలకై టార్గెట్లు నిర్ణయించామని వివరించారు. డిఎస్సీ 2025 ద్వారా కొత్తగా ఉపాధ్యాయులను నియమించి, ఖాళీలు భర్తీ చేశామని, అందువలన పరీక్షా ఫలితాలలో మంచి ఫలితాలు రావాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు నవంబర్ నెలాఖరు కల్లా సిలబస్ పూర్తి అవ్వాలని, అలాగే వారికి వందరోజుల ప్రణాళిక తయారు చేశామని దాని ప్రకారం ఉపాధ్యాయులు విద్యార్థులను బోధించి వారు మంచి ఫలితాలు సాధించేందుకై కృషి చేయాలని డిఇ ఓ కోరారు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడి ఉండాలని, అది చాలా చాలా అవసరమని అపార్ ఐడి జనరేట్ కానీ విద్యార్థులను గుర్తించి వెంటనే వారికి అపార్ ఐడి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. అపార్ ఐడి ద్వారా విద్యార్థుల పరిస్థితిని ఎప్పుడు తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ ఆశ మాట్లాడుతూ ఎఫ్ ఏ వన్ పరీక్ష ఫలితాలను ఆన్లైన్ చేయటం నూరు శాతం అవ్వాలని,ఎఫ్ ఏ టు పరీక్షలకు ఆన్లైన్ చేయటానికి సర్వర్ ఓపెన్ అయిందని అన్నారు.కొయ్యలగూడెం ఉప విద్యాశాఖ అధికారి రామన్న దొర మాట్లాడుతూ లిప్ యాప్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరును పరిశీలిస్తున్నామని, ఉపాధ్యాయుల హాజరు ప్రార్థన సమయానికంటే ముందే ఉండాలని సూచించారు. అలాగే విద్యార్థులు హాజరు 9:30 కల్లా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అవ్వాలని సూచించారు. మిడ్ డే మీల్ కో– ఆర్డినేటర్ షేక్ గౌస్ మాట్లాడుతూ సన్న బియ్యం వచ్చాక పిల్లల సంఖ్య బాగా పెరిగిందని, వారికి భోజనం వడ్డించాలని కోరారు.

## జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

**– ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలు సాధించాలి**
**– వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నమోదు నూరు శాతంపూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశి ంచారు.స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం సాయంత్రం ఈ-పంట, ఈ- కెవైసి,ఈ- క్రాప్ బుకింగ్, ఉద్యానవన శాఖల లక్ష్యాలపై వ్యవ సాయ ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ పంట ఈ కేవైసీ నమోదులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాల న్నారు. మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ఈ క్రాప్ బుకింగ్ పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను ఉద్యానవన అధికారులు నిర్దేశించి సమయంలో సాధించాలన్నారు. మామిడి పంటలో వ్యాధులు ప్రభలకుండా తీసుకునే చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమాలను ఇప్పటినుండే ప్రారంభించాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు అదేవిధంగా కోకో ప్రాసెసింగ్ యూనిట్లపై ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను రైతులకు తెలియజేసి, వారు దరఖాస్తుచేసు కునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద చేపట్టిన యూనిట్లో రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవన శాఖ డిడి షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ పీడీ రామ్మోహన్, వ్యవసాయ శాఖ ఏడి లు, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు 900 నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు అగ్రహా రంలోని ప్రభుత్వ బాలి కోన్నత పాఠశాలలో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పవర్‌పేటలోని చెరుకువాడ వారి సత్రం నిధులతో సమ కూర్చిన 20వేల విలువ కలిగిన 900 నోటుపుస్త కాలను విద్యార్థి నులకు అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సత్రం చైర్మన్ గుర్రం సాంబమూర్తి,ఈవో నాగ మునేశ్వరరావు, డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళీ, టిడిపి నాయకులు తూతా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ భూమి దేవస్థానం భూమి కాదు : మేము కొనుగోలు చేశాం



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఒక సర్వే నెంబరు భూమి దేవస్థానం భూమి అని సర్వే చేయటా నికి వచ్చిన దేవస్థానం కార్యనిర్వాహన అధికారి కలగర శ్రీనివాస్,మండల సర్వేయర్ దేవి ప్రసాద్‌లను కొందరు అడ్డుకున్నారు. శుక్రవారం వారు సర్వే చేయటానికి ఈ స్థలం వద్దకు రాగా ఆ భూమిని కొన్న వారు,ఇల్లు కట్టుకున్నవారు ప్రస్తుతం ఈ వివాదం హైకోర్టులో ఉందని కోర్టు తీర్పు వచ్చిన తర్వాతనే సర్వే చేయాలని వారికి తెలిపారు. దేవుని మాన్యంలో మీ నివాసాలు ఉన్నాయని మీ స్థలాలు ఉన్నాయని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తాము సర్వే చేస్తామని వారికి తెలిపారు. కోనే ప్రసాద్, గౌతమ్,ఎండి మౌల,మారిశెట్టి వెంకటేశ్వరరావు, వందనపు హరికృష్ణ, కలది సీతా మహాలక్ష్మి,తదితరులు మీడియా తో మాట్లాడుతూ తమ కొనుగోలు చేసి నివాసం ఉంటున్న ఈ స్థలం 16-16 సెంట్లు గుడిమెట్ల శ్రీరామూర్తి (ఏలూరు) అతని వద్ద నుండి కొనుగోలు చేశామని తెలిపారు.దేవస్థానం భూమి మా భూమిలో లేదని అధికారులకు వారు స్పష్టం చేశారు. ఈ సంఘటనలో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# ఒకే కుటుంబంలో ముగ్గురు సర్పంచ్‌లు,ఒకరు సొసైటీ చైర్మన్






**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పదవులు అనుభవించాలంటే అదృష్టం కలిసి రావాలి.అలాగే ప్రజల ఆదరణ కూడా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయం గతంలో భూస్వాముల చేతిలో ఉండేది. వారు ఎవరికి ఓటు వేయమంటే వారే గెలిచేవారు. కాలక్రమంలో ఆ పరిస్థితులన్నీ మారాయి. ప్రజల సమస్యలపై పోరాడేవారు రాజకీయంగా ముందుకు వెళ్తున్నారు. ఆర్థిక బలం, అంగ బలం లేకున్నా ప్రజాదరణ ఉంటే పదవులు సులువుగా పొందుతారు. మండలంలోనిమల్లవరం గ్రామానికి చెందిన సంది చల్లయ్య సాధారణ రైతు.సిపిఎం పార్టీలో ఉంటూ ప్రజలకు తలలో నాలుకల మెలిగేవారు వారు.1980వసంవత్సరంలో గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందారు.

పదవిలో ఉండగానే అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పెద్దకుమారుడు సంధి రాజబాబు సర్పంచ్ అయ్యారు. 1984 నుండ 87వరకుఆయనకొనసాగారు. గ్రామాలలో ఒకే ఇంటి పేరులో ఎక్కువ కుటుంబాలు ఉన్నవారు పోటీలో నిలుస్తారు. సొంత ఓటు బ్యాంకు ఎక్కువగా ఉండటం వల్ల వీరు గెలుపు సులభతరం అవుతుంది.రిజర్వేషన్ ఏకేటగిరీకి వచ్చినఎక్కువ కుటుంబాలు కలిగిన వారు రాజకీయ రంగంలోకి ప్రవేశిస్తారు. కానీ ఈ గ్రామంలో సంధి ఇంటిపేరుతో ఉన్నదిఒకేఒక్క కుటుంబం.పోటీలో నిలిచి గెలుపొందాలంటే సాధారణ విషయం కాదు.అయినప్పటికీ ప్రజా జీవితంలో ఉన్న ఆకుటుంబం నుండి కుటుంబ పెద్ద సంది చల్లయ్య సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం వారి కుమారుడు రాజబాబు సర్పంచ్ చేశారు. 2021 సంవత్సరంలో పంచాయతీ సర్పంచ్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించబడింది. దీంతో ఇదే కుటుంబానికి చెందిన సంధిచల్లయ్య కోడలు తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేశారు. రాష్ట్రంలో అధికారంలో వైసీపీ ప్రభుత్వం కొనసాగుతుంది. నరసాపురం నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యేగా ముదునూరి ప్రసాదరాజు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌గా కూడా ఆయన కొనసాగుతున్నారు. సాధా రణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే విజయం సాధి స్తారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సంధి సుజాత సర్పంచ్‌గా పోటీ చేసి ప్రతికూల పరిస్థితులలో కూడా విజయం సాధించారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ సంధి చల్లయ్య దగ్గర నుండి ఈ కుటుంబం ప్రజా జీవితంలో ఉండటం వల్ల, ప్రజలకు వచ్చే ఇబ్బందులలో మేమున్నామంటూ ముందుకు రావడంతో సుజాతను భారీ మెజార్టీతో గెలిపించారు. ప్రస్తుతం ఆమె సర్పంచిగా కొనసాగుతున్నారు. ఇదిఇలా ఉండగా సుజాత భర్త సంధి నరసింహారావు తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణకు, అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనంగా పనిచేస్తారు. తప్పు చేస్తే ఎంత పెద్ద నాయకుడైనా ఉపేక్షించకుండా జనం మధ్యలో కడిగేయడం ఆయనకు చిన్ననాటి నుండి అలవాటు. పార్టీ పట్ల విధేయంగా ఉండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సంధి నరసింహారావును మల్లవరం సహకార సంఘం చైర్మన్‌గా గురువారం నియమితులయ్యారు.తండ్రి,సోదరుడు సర్పంచులుగా పని చేయగా, భార్య ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతోంది.సొసైటీ చైర్మన్‌గా నరసిం హారావును పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అంకితభావంతో పనిచేసే వారికి అవకాశాలు అవే వస్తాయి అనేదానికి వీరి కుటుంబమే ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఒకే కుటుంబంలో ముగ్గురు సర్పంచులు, ఒకరు సహకార సంఘ చైర్మన్‌గా పదవులు చేపట్టడం అంటే సర్వసాధా రణం కాదు. కోటికొక్కడు అన్నట్టు కోటి కుటుంబాలలో ఒక కుటుంబానికి మాత్రమే ఇటువంటి అరుదైన అవకాశం వస్తుంది. సహకార సంఘ చైర్మన్ గా ప్రభుత్వం నుండి నియామక పత్రం అందుకున్న నరసింహారావు శుక్రవారం ఆయన నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ప్రతినిత్యం మా కుటుంబం ప్రజా సమస్యల కోసమే పనిచేస్తుందని, ప్రజలే మమ్మల్ని ఆదరిస్తున్నారని అన్నారు.

## నిత్య అన్నదానానికి రూ.1ఒక లక్ష విరాళం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగు నిత్య అన్నదానము నకు ఉప్పల నారాయణస్వామి , భానుమతి పేరు మీద నిత్య అన్నదానం చేయుటకు రూ.1ఒక లక్ష 2లు (అక్షరాల ఒకలక్ష రెండురూపాయిలు) విరాళంగా శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాదికారి ముచ్చెర్ల శ్రీనివాసరావుకి దాత అందజేసారు. ఈ కార్యక్రమములో ఆలయాల సూపరింటెండెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి వర్మ భేటీ

– నర్సాపురం – కోటిపల్లి, నర్సాపురం – మచిలీపట్నంపై సమీక్ష



విజయవాడ/ భీమవరం,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైల్వేఅధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రైల్వే ఉన్నతాధికారులను ఆదేశించారు. విజయవాడలోని డివిజనల్ రైల్వే కార్యాలయంలో శుక్రవారం డిఆర్ఎం శ్రీ మోహిత్ సోనాకియా తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పలు రైల్వే ప్రాజెక్ట్ పనులు,పెండింగ్‌లో ఉన్న కీలక రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై డిఆర్ఎం తోపాటు రైల్వే అన్ని విభాగాల ఉన్నతాధికాలతో ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో గోదావరి జిల్లాలలో కీలకమైన నరసాపురం–కోటిపల్లి రైల్వే లైన్ పనులు ఆలస్యం అవ్వటానికి గల కారణాలను అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సాపురం–మచిలీపట్నం రైల్వే లైన్ పనుల ప్రస్తుత స్థితి, నరసాపురం పార్లమెంట్ పరిధిలోని భీమవరం,నర్సాపురం తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లలో అమృత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతి పైన చర్చించారు. రైల్వే స్టేషన్లో ఆధునిక సదుపాయాల కల్పన కోసం అదనపు నిధులు మంజూరు కొరకు తాను చేసిన ప్రతిపాదనలపైన, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తోపాటు వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తాడేపల్లిగూడెంలో హాల్ట్ కల్పించవలసిన ఆవశ్యకతను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. పశ్చిమగోదావరి జిల్లాలో వాణిజ్య పట్టణమైన తాడేపల్లిగూడెం కి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని ఖచ్చితంగా ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్ట్ సదుపాయం కల్పించాలని అధికారులకు తెలిపారు. అత్తిలి స్టేషన్లలో శేషాద్రి ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్ట్ సదుపాయం కల్పించాలని కోరారు. నర్సాపురం నుండి అరుణాచలం ఎక్స్ ప్రెస్ పూర్తి స్థాయిలో రెగ్యులర్ చేయడం, నర్సాపురం నుండి వారణాశి కి ఎక్స్ ప్రెస్ రైలు సౌకర్యం కల్పించడం వల్ల నరసాపురం పార్లమెంట్ ప్రజలతో పాటు కోనసీమ వాసులకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు.విజయవాడ డివిజన్ అభివృద్ధికి, పెండింగ్ ప్రాజెక్టుల వేగవంతమైన పురోగతికి కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహకారం అందజేస్తామని అధికారులకు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తమ దృష్టికి తెచ్చిన పలు సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని విజయవాడ డిఆర్ఎం శ్రీ మోహిత్ సోనాకియా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ పి.ఇ.ఎడ్విన్ ,గతిశక్తి చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సైమన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ – ప్రశాంత్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సూర్య ప్రకాష్,సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి.సురేష్ బాబు తదితర రైల్వే ఉన్నతాధికారులు తోపాటు బీజేపీ మైనారిటీ మోర్చా ఏపీ ప్రెసిడెంట్ షేక్ బాజీ పాల్గొన్నారు.

# చదువు పైనే దృష్టి సారించాలి

– ఇతర వ్యాపకాలకు వెళ్లకూడదు : జిల్లా కలెక్టర్ నాగరాణి



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** బాల్యంలో చదువుకోవడమే బాధ్యతగా మెలగాలి, ఆడపిల్లలు ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.శుక్రవారం మండలంలోని లక్ష్మణేశ్వరం నక్కావారి పేటలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదులను స్వయంగా పరిశీలించి విద్యార్థులతో కొద్ది సమయం ముచ్చటించారు. బాగా చదువుతున్నారా, సబ్జెక్టు టీచర్లు ఉన్నారా,పదవతరగతి అనంతరం ఏకోర్సు చేయాలనుకుంటున్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకునే వయస్సులో సెల్ ఫోన్లు చూసుకుంటూ సోషల్ మీడియాకు ఆకర్షితులయితే భవిష్యత్తు లక్ష్యాలను సాధించలేరని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఆడపిల్లలు తన కాళ్ళపై స్వశక్తితో నిలబడగలరని మంచి భవిష్యత్తును పొందగలరని సూచించారు.పదో తరగతి అనంతరం డిప్లమా కోర్సులు అభ్యసించడం వలనమంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ కోర్సులు వంటిని వాటిని అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. చిన్నారులు తయారుచేసిన హ్యాండీక్రాఫ్టును జిల్లా కలెక్టర్కు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.కె శైలజ, ఇంచార్జ్ తహసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ లక్ష్యం

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కూటమి లక్ష్యం యువత తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు ఉద్యోగ అవకాశాలే వేదికలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. కొయ్యలగూడెంలో ప్రకాశం డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న నిరుద్యోగ యువత .మారుమూల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తున్న యువతీ,యువకులు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం యువత భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలవరం నియోజకవర్గనికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహిస్తున్నటువంటి జాబ్ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహిస్తున్నటువంటి ఇంటర్వ్యూలో యువత యువకులు తమ ప్రతిభను కనబరిచి ఉపాధి పొందాలని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ యువతను గూర్చి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి,గ్రీన్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి,జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దతేజ, ప్రకాశం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జనార్ధన్ రావు, తాసిల్దార్.ఎన్ నాగరాజు, ఎండిఓ కిరణ్ కుమార్,జనసేన మండల అధ్యక్షులు తోట రవి టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొలిశెట్టి వాసు, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను, రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి,,మాజీ జెడ్పి వైస్ చైర్మన్, చింతల వెంకటరమణ, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.